ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు ( అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM


## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ




FRIDAY 5TH DECEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 245 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 4 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 245 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బంగారం, వెండి ధరల్లో దూకుడు



- గరిష్టస్థాయికి చేరుకున్న ధరల పెరుగుదల
- బంగారంతో పోటీ పడుతున్న వెండి ధరలు

వివరాలు 2 లో..

## 25 ఒప్పందాలు!

- పుతిన్ పర్యటన నేపథ్యంలో భారత్-రష్యా మధ్య కుదిరే అవకాశం
- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పుతిన్‌కు స్వయంగా స్వాగతం పలికిన మోదీ
- ప్రధాని కారులోనే ఆయన అధికారిక నివాసానికి పుతిన్
- రష్యా అధినేతకు మోదీ ప్రైవేటు విందు.. నేడు ఇరువురి మధ్య చర్చలు



2

## ఎయిర్‌పోర్టు నిర్మించి.. పరిశ్రమలు రప్పిస్తాం



- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్‌కు సిఎం రేవంత్ వెల్లడివరాల జల్లు

2

# జగన్ హయాంలో..
# రాష్ట్రానికి చెడ్డపేరు

- సింగపూర్ ప్రభుత్వ పరిశ్రమలను తరిమేయడం వల్లే : సీఎం
- రాష్ట్రంపై గత పాలకులు బ్యాడ్ ఇమేజ్ ముద్ర వేశారు. మేం ఈ ముద్రను చెరిపేశాం..
- ఇప్పుడు ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాం... అందుకే విశాఖ పెట్టుబడుల సదస్సుకు భారీ స్పందన వచ్చింది.
- ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు 4**

జగన్ ప్రభుత్వ హయాంలో సింగపూర్ ప్రభుత్వ సంస్థలను తరిమేశారని.. దానివల్ల రాష్ట్రానికి చెడ్డపేరు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాల్లేవన్న అపప్రథను ఇప్పుడు తొలగించుకున్నామని.. పారిశ్రామికవేత్తల విశ్వాసం పొందగలిగామని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో జరిగిన 13వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం గత నెల 14, 15 తేదీల్లో విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని వెల్లడించారు. ఒప్పందాలు జరిగిన 45 రోజుల్లోనే శంకుస్థాపనలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తాజా ఎస్ఐపీబీ భేటీలో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వాటి ద్వారా 56,278 ఉద్యోగాలు దక్కే అవకాశముంది. కంపెనీలకు అవసరమయ్యే నీరు, విద్యుత్, రహదారులు, అనుమతుల్లో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా

మిగతా 2లో

## గుర్తింపు కోసం నేను పనిచేయను..

- ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా.
- నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత
- ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు
- చిత్తూరు పర్యటనలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

2



## నాణానికి రెండో వైపు చూడాలి



- చంద్రబాబు పాలనలో రైతుల అధోగతి
- వ్యవసాయాన్ని దండగలా మార్చారు మొంథా తుపాన్ బాధిత రైతులకు మొండిచేయి
- సేవ్ ఆంధ్రా కార్యక్రమంలో వైఎస్ జగన్

2

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్



వివరాలు 2 లో..

## అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

- 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
-యండ్రాయిలో గ్రామసభలో రైతులతో ముఖాముఖిలో నారాయణ



2

## బంగారం, వెండి ధరల్లో దూకుడు

**న్యూఢిల్లీ,డిసెంబర్4 :** దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.

## అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్

**పల్నాడు :** అమరావతి కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ పక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా అమరావతి మండలం యంద్రాయిలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. రెండో విడతలో అమరావతి మండలంలో నాలుగు గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధికారులు భూమిని సేకరించనున్నారు. ముందుగా యంద్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ పక్రియను అధికారులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమరావతి కోసం యంద్రాయి రైతు నంబూరి బలరాం 4 ఎకరాల భూమిని ఇచ్చారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో మంత్రి నారాయణకు పొలం పత్రాలను రైతు నంబూరి అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ విమర్శించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు ఇచ్చి మళ్లీ రాజధాని పనులు ప్రారంభించే సమయానికి వర్షాలు ముంచెత్తాయని తెలిపారు. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని అన్నారు. రెండో విడతలో రైతులు ఇచ్చే 7000 పైగా ఎకరాల భూముల్లో 2500 ఎకరాలలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.

## గుర్తింపు కోసం నేను పనిచేయను..

**చిత్తూరు,డిసెంబరు4 :** గుర్తింపు కోసం నేను పనిచేయను.. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా. నాకు పదవి అలంకరణ కాదు.. ఓ బాధ్యత అని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి డీడీవో కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా కొత్త డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి సంస్కరణలో భాగంగా రాష్ట్రంలో 77 డీడీవో ఆఫీసులను ప్రారంభించాం అని, విస్తృతంగా ప్రజలకు సేవలందించడానికి డీడీవో ఆఫీసులు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడానికి ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయి పవన్ కళ్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి బలం అయ్యింది. కార్యకర్తలకు గుర్తింపు కష్టపడితే వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పదోన్నతులపై ఎంతో ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులనేది చాలా కీలకం. ఉద్యోగుల పాత్ర తెలుసు కాబట్టి పదివేల మంది ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. గోంతు లేని వారికి మనం గోంతు అవ్వాలి, వారికోసం బలంగా నిలబడాలి. జీవితంలో రిస్క్ తీసుకుంటునే విజయం సాధించగలం. అది కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం అధికారికంలో ఉంటుంది. గత ఇరవై సంవత్సరాలలో కోట్లాది రూపాయల ఎర్రచందనం తరలించి సోమ్ము చేసుకున్నారు. 2008 నుండి రాజకీయాల్లో ఉన్నాను.. చంద్రబాబు లాంటి వారిని కుప్పం రాకుండా అడ్డుకున్నారు. ఎప్పుడూ కూడా ధైర్యాన్ని కోల్పోకుడదు.. ప్రజలు అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొవాలి. కూర్చుని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరుతాయి. జనసేన కార్యకర్తలకు పరిపాలన పరంగా అనుభవం లేకపోవచ్చు కాని సమాజం కోసం కసిగా పనిచేస్తారు. పార్టీ పరంగా ప్రతి నియోజకవర్గంలో ఓ కమిటి ఎర్పాటు చేస్తాం' అని అన్నారు.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్
## భారీ భూ కుంభకోసం

**హైదరాబాద్,డిసెంబర్ 3 :** హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు.

# 25 ఒప్పందాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:**
రెండు రోజుల పర్యటన నిమిత్తం రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. గురువారం సాయంత్రం 6.35 గంటలకు ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్టులో దిగిన పుతిన్‌కు.. ప్రొటోకాల్‌కు భిన్నంగా ప్రధాని నరేంద్రమోదీ సాదర స్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ నృత్యం చేస్తుండగా.. విమానం దిగిన పుతిన్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. సాధారణంగా విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు తన సొంత కారును మాత్రమే వాడే పుతిన్‌ను.. ప్రధాని మోదీ తన టొయోటా ఫార్చ్యూనర్ కారులో తన అధికారిక నివాసానికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని తెలుపుతూ 'ఎక్స్'లో ఆయన ఒక పోస్టు పెట్టారు. "నా స్నేహితుడు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలికినందుకు ఆనందంగా ఉంది. ఈ రాత్రి, రేపు మా ఇద్దరి మధ్య జరిగే సమావేశాల కోసం నేనెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది, మన ప్రజలకు అపారమైన మేలు చేకూర్చింది" అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ఆ తర్వాత పుతిన్‌కు ఆయన ప్రైవేటు విందు ఇచ్చారు. పుతిన్ రాక సందర్భంగా మోదీ అధికారిక నివాసాన్ని విద్యుద్దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పుతిన్‌తోపాటు వచ్చిన బృందంలో ఏడుగురు రష్యన్ మంత్రులు, పెద్ద ఎత్తున వ్యాపారవేత్తలు, రష్యా సెంట్రల్ బ్యాంకు గవర్నర్ ఉన్నారు. కాగా.. శుక్రవారం ఉదయం 11 గంటలకు పుతిన్ రాష్ట్రపతి భవన్‌లో త్రివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. 11.30 గంటలకు రాజ్‌ఘాట్‌కు చేరుకుని మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తారు. 11.50 గంటలకు హైదరాబాద్ హౌస్‌లో మొదలయ్యే ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పుతిన్-మోదీ పాల్గొననున్నారు. రెండు గంటలపాటు సాగే ఈ సమావేశంలో.. ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరుదేశాల వాణిజ్యాన్ని కాపాడడం, పౌర అణు ఇంధన సహకారం, ఎరువుల రంగంలో సహకారం పెంపు, యురేషియన్ ఎకనమిక్ యూనియన్‌తో భారత్ ప్రతిపాదించిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలు కీలకంగా చర్చకురానున్నాయి. రష్యా నుంచి భారత్ పెద్ద ఎత్తున ముడిచమురును కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో భారీగా పెరిగిపోతున్న వాణిజ్య లోటు గురించి భారత్ ఈ భేటీలో ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది (ప్రస్తుతం మనదేశం రష్యా నుంచి ఏటా 65 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.5.8 లక్షల కోట్ల) విలువైన దిగుమతులు చేసుకుంటుండగా.. రష్యాకు మన ఎగుమతులు కేవలం 5 బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ.45 వేల కోట్లు) ఉన్నాయి).

2030 నాటికి ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా ఈచర్చ జరగనుంది. అలాగే.. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోళ్లపై అమెరికా విధిస్తున్న ఆంక్షల ప్రభావంపైనా ఈ భేటీలో చర్చించనున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాల గురించి పుతిన్ మోదీకి వివరించనున్నట్టు సమాచారం.

## నాణానికి రెండో వైపు చూడాలి

**అమరావతి,**
నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వైసిపి అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. రైతులు పరిస్థితి చూస్తుంటే సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ' సేవ్ ఆంధ్రా ' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతులను సంతోషపెట్టాలి.. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందన్నారు.పండుగలా ఉండాల్సిన వ్యవసాయాన్ని చంద్రబాబు హయాంలో దండగలా మారింది. మొంథా తుపాను ఇంకా కళ్లముందే కదలాడుతోంది. మొంథా తుపానుపై ఎంత బిల్డప్ ఇచ్చారో చూశాం. మొంథా తుపాన్ పీకను పట్టుకుని విసిరేసిట్లు బిల్డప్ఇచ్చారని అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మా హయాంలో రైతులకు ఉచిత పంటల బీమా హక్కుగా లభించింది. చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇన్‌పుట్ సబ్సీడీల మాటే ఎత్తరు. ఈ 19 నెలల పాలనలో 17 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులు ఉంటే 19 లక్షల మందికి మాత్రమే పంటల బీమా ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. బాబు పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయి. రూ.1100 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ బకాయిలు ఉన్నాయి. మా హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా ఇచ్చాం. మా హయాంలో ఉచిత పంటల బీమా కింద రూ.7800 కోట్లు ఇచ్చాం. ఉచిత పంటల బీమాకు బాబు ఉరేశారు. బాబు పాలనలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని జగన్ అన్నారు. ?. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు. నాణెళినికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

# జగన్ హయాంలో.. రాష్ట్రానికి చెడ్డపేరు

మొదటిపేజీ తరువాయి

చూస్తున్నామని సీఎం అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**20 రోజుల్లోనే ఆచరణ దిశగా ..**

ఒప్పందాలు చేసుకున్న ఇరవై రోజుల్లోనే ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నాం. విశాఖ సదస్సులో చేసుకున్న ఒప్పందాల్లో ఇప్పటికే రూ.7.69 లక్షల కోట్ల పెట్టుబడులు ఆచరణలోకి వచ్చాయి. మిగిలిన ఎంవోయూలు కూడా వీలైనంత త్వరగా అమలయ్యేలా అధికారులు చూడాలి. సదస్సు ఒప్పందాలను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేస్తే.. ఈసారి దావోస్ ఆర్థిక సదస్సులో మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఇకపై ఎస్ఐపీబీతో పాటు ఎంవోయూలపైనా సమీక్షిస్తా. కలెక్టర్లు కూడా దృష్టిపెట్టాలి.

**భూకేటాయింపులపై ఫిర్యాదులు రాకూడదు**

భూముల కేటాయింపులో ఎలాంటి ఫిర్యాదులూ రాకూడదు. ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు కావాలి. లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీలు వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటమ్ వ్యాలీకి సలహా సంఘాన్ని నియమించాలి. మెంటరింగ్, మానిటరింగ్, వెంచర్ క్యాపిటల్‌పై ఈ సలహాసంఘం పనిచేయాలి. ఏఐ బేసిక్స్‌ను ఏడో తరగతి నుంచే బోధించాలి.

**ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులు సాధించాలి**

ప్రభుత్వ రంగ సంస్థలు వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ వంటి దేశాల్లో ప్రభుత్వ సంస్థలు రూ.లక్షల కోట్ల సావరిన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తుంటాయి. ఏపీ కూడా రూ.500 కోట్లతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. పశుసంపద పరిశ్రమ రూ.8 లక్షల కోట్లకు చేరాలి.

**పెట్టుబడుల ప్రతిపాదనలకు ఓకే**

13 సమావేశాల ద్వారా ఇప్పటికి రూ.8.28 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలను ఎస్ఐపీబీ ఆమోదించింది. గురువారం ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు ఆమోదం తెలిపింది. మొత్తం 31 కంపెనీల ప్రతిపాదనలను అంగీకరించింది. వీటిలో చింతా ఎనర్జీ (రూ.8,500 కోట్లు-5,800 ఉద్యోగాలు), గనేకో త్రీ ఎనర్జీ (రూ.2,140 కోట్లు-వెయ్యి ఉద్యోగాలు), శ్రీష్ట రెన్యువబుల్ (రూ.70 కోట్లు-339 ఉద్యోగాలు), క్యూలైటెక్ (రూ.15 కోట్లు-512 ఉద్యోగాలు) తదితరాలు ఉన్నాయి.

# ఎయిర్‌పోర్టు నిర్మించి.. పరిశ్రమలు రప్పిస్తాం

**ఆదిలాబాద్,డిసెంబరు4**

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల

ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు.

రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి జిల్లా పరిషత్ స్కూల్లో జరిగిన మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈ రోజు స్థానిక ఎన్. టి. పి. సి.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో " జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మెయిన్ థీమ్ " వికసిత భారత్ మరియు ఆత్మ నిర్భార్ భారత్ కోసం " లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సందర్భంగా డి. ఇ.ఓ. శారద , పాఠశాల ప్రాంగణంలోని మదర్ ట్రీ కి ఎన్ . జి.సి పెద్దపల్లి ఆధ్వర్యంలో పూజాదులు సమర్పించి సభను ప్రారంభించారు. వృక్షాలను రక్షించడం లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలి అని డి. ఇ.ఓ. తెలిపారు. ఈ మూడు రోజుల్లో విద్యార్థులు ప్రదర్శనల" సబ్ థీమ్స్ " ఐన సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, రిక్రియేషన్ మాథెమాటికల్ మోడలింగ్, హెల్త్ %ఱ% హైజీన్, నీటి సంరక్షణ వంటి అంశాలను విద్యార్థులు 218 ప్రదర్శనలను రూపొందించారు. వీటి నుండి సీనియర్స్ ఉత్తమ ఏడు , జూనియర్స్ ఉత్తమ ఏడు, సెలెక్ట్ చేసినారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాబోయే రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొంటారు. ఈ సైన్స్ ఫెయిర్ లో గెలుపొందిన విద్యార్థులు....... ఈ ముగింపు సందర్భంగా అతిథులు తిలకించి విద్యార్థులు ఆవిష్కరణలను, మోడల్స్, ఆవిష్కరణ స్ఫృహను పెంపొందించే విధంగా, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా, ఆవిష్కరణ నాయకులుగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని అతిథులు విద్యార్థులను, గైడ్ టీచర్లను అభినందించారు. అతిథులు విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విన్నూత్న రీతిలో క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి వి. హనుమంతు, లతో పాటు రామగుండం మండల విద్యాధికారి మల్లేశం, సురేంద్ర కుమార్, హరిప్రసాద్, విమల, కొమురయ్య, హెచ్.ఎం.లు స్వర్ణలత, ఆగయ్య, రాంరెడ్డి , ఓదెలు , మల్లారెడ్డి, చంద్రయ్య ,శ్రీనివాచారి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా సైన్స్ ఆఫీసర్ రవీనందన్ రావు నివేదిక సమర్పి0చారు. ముగింపు రోజు ప్రదర్శించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు, ప్రయోగాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహాపురం, మల్యాల పల్లె, విలేజ్ రామగుండం, దుర్గయ్యపల్లి, ఎన్.టి.పి.సి., స్పెక్ట్రా హై స్కూల్ , సింగరేణి హై స్కూల్ 8 వ కాలనీ,
పాఠశాలల విద్యార్థులు దాదాపు మూడు వేల మంది ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్త%శ% చేశారు. ఈ మూడు రోజుల్లో అహర్నిశలు కృషి చేసిన పలు కమిటీల సభ్యుల అందరిని జిల్లా అధికారులు అభినందించారు

: ఇన్స్పైర్ విజేతలు: (2024 - 25)




యోగేష్. అల్ఫోర్స్, ఐ ఓ టి బేస్డ్ ఆటోమేటిక్ వెహికిల్ ఆక్సిడెంట్ డిటెక్షన్ %ఱ% రెస్క్యూ సిస్టమ్.

ఈ. శివమణి సెయింట్ క్లేర్ ప్లాట్ ఫామ్ బ్రిడ్జి

ఆర్. ఐశ్వర్య. కమాన్పూర్, వాయిస్ గైడ్ %ఱ% మెడిసిన్ రిమైండర్ ఫర్ పేషెంట్ %ఱ% లోన్లీ పర్సన్స్.

పి. వైష్ణవి, రాగినేడు, అండర్ గ్రౌండ్ ఫాల్ట్ డిటెక్టర్

పి. శ్రీవర్షిత్ ధరియాపూర్, లో కాస్ట్ మల్టీపర్పస్ ఫార్మర్ ఫ్రెండ్లీ క్యాప్

సిఎచ్. శ్రీనిత్య యూనివర్సల్ కన్నాల , ఐ ఓ టి బేస్డ్ కంట్రోల్డ్ వీల్ చైర్

యాస్మిన్ అహిన్ రెసిడెన్సియల్ పెద్దపల్లి, ప్రివెంట్ రోడ్ ఆక్సిడెంట్

సి. ఎచ్. అర్చన కన్నాల ,
స్మార్ట్ అగ్రికల్చర్ సిస్టమ్

ఈ. శ్రీనిత్య రాగినేడు, లో కాస్ట్ పాడి వీడర్

జె. సిరిచందన పోతారం, స్మార్ట్ హెల్మెట్ ఫర్ కోల్ మైనింగ్ వర్కర్స్

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 04 అక్షరం న్యూస్**

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అందిస్తున్న ప్రజా సేవలు, సంక్షేమ కార్యక్రమాల ప్రభావంతో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ప్రధాన నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, డా. సత్యం, కారుపాకల రమేష్, నూను భూమయ్య, గుర్రం సతీష్, గుర్రం సదయ్య, పడాల తిరుపతి, గుర్రం రాజేశం, గుర్రం తిరుపతి, దామ కనకయ్య, పల్లె ఆనంద్, పులిపాక రవి, మారుపాక సమ్మయ్య, గుర్రాల తిరుపతి, ఈర్ల నరేష్, ఆరేపల్లి అభిషేక్, కంది రాజయ్య, కలవేన సురేందర్, కందుల సమ్మయ్య, సలిగంటి రాయమల్లు, ఆరేపల్లి శ్రీనివాస్, నౌకిని జంపయ్య, ఆరేపల్లి దీపక్, అక్షయ్, రవి, రామస్వామి, పులిపాక శ్రీనివాస్, ముత్యం శ్రీను, శనిగరం స్వామి, కందుల శేఖర్, తాళ్లపల్లి అంజయ్య, పేర్క దుర్గయ్య, గుర్రాలు సతీష్, తీగల రమేష్, బాలసాని శంకర్ గౌడ్, నర్రా రాము, కంది సతీష్, ఎర్రం సదయ్య, కలవేన మల్లేష్, గుర్రం రాజయ్య, దామ సతీష్ తదితరులతో పాటు 50 మందికి పైగా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఎమ్మెల్యే విజయరమణ రావు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజల నమ్మకానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుండటంతో ఈ డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
హనుమంతునిపేట గ్రామం నుండి పెద్ద సంఖ్యలో నేతలు కాంగ్రెస్‌లో చేరడం పార్టీ బలం మరింత పెరిగిన సంకేతమని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ హామీలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులను కలిసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్





### ఎయిర్ పోర్ట్ సాధ్యాసాధ్యాలపై ఎన్ టీ పి సి జ్యోతి భవన్ లో అధికారులతో సమీక్ష

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి ఎయిర్ పోర్ట్ అథారిటీ బృందం గురువారం పర్యటించారు . ఈ సందర్భంగా సంబంధిత అధికారుల బృందాన్ని స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు సాధ్యసాధ్యులపై అధికారులతో సమీక్షించారు. అంతర్గాం మండల కేంద్రంలోని ప్రతిపాదిత 977 ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించారు. అలాగే ఎల్లంపల్లి గోదావరి నది పరిసర ప్రాంతాలలు, స్పిన్నింగ్, వీవింగ్ మిల్ తదితర ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమకు చెందిన జ్యోతి భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. అంతర్గాం లో ఎయిర్‌పోర్ట్ విషయంలో గతంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులతో సమీక్షించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో తప్పనిసరిగా ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కు అనువైన స్థలం ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఇప్పటికే పూర్తిస్థాయిలో ఫిజిబిలిటీ రిపోర్టు తయారు చేస్తున్నామని అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఎమ్మెల్యేతో అధికారులు ప్రస్తావించారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు ఏర్పాటు వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ జిల్లా ప్రాంత ప్రజలు, పారిశ్రామిక ప్రాంతాల్లోని అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తప్పనిసరిగా ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## రామగుండం లో ఇక ఆన్లైన్ ద్వారా నల్లా బిల్లు



**జ్యోతినగర్ ఎన్టీపీసీ డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆన్ లైన్ లో నల్లా బిల్లు చెల్లించే సౌలభ్యాన్ని రామగుండం నగర పాలక సంస్థ అమల్లోకి తీసుకువచ్చింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో హాండ్ హెల్డ్ మిషన్ ద్వారా నల్లా బిల్లు స్వీకరించి మొదటి రశీదు వినియోగదారుకు అందజేసి ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు. నల్లా కనెక్షన్ వినియోగదారులు ఇప్పటివరకు నగర పాలక సంస్థ కార్యాలయం కౌంటర్ లో లేదా బిల్ కలెక్టర్ కు నగదు చెల్లించి మాన్యువల్ రశీదు పొందేవారు. మరో సారి బిల్లు చెల్లించేటప్పుడు నల్లా కనెక్షన్ జారీ చేసిన సంధర్భంగా ఇచ్చిన పాస్ బుక్ , పాత రశీదు అవసరమై ఉండేది. ఆన్ లైన్ సదుపాయం అందుబాటులోకి రావడంతో ఇప్పుడు ఇంటర్ నెట్ సదుపాయం ఉన్న కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ద్వారా సి డి ఎం ఎ వెబ్ సైట్ తెరిచి ఎక్కడి నుండైనా నగదు రహితంగా బిల్లు చెల్లించవచ్చు . సమీపం లోని మీ సేవా కేంద్రం లో కూడా చెల్లించవచ్చు. వార్డు అధికారి వద్ద ఉన్న హాండ్ హెల్డ్ మిషన్ ద్వారా చెల్లించి ఆన్ లైన్ రశీదు పొందవచ్చు. ఆస్తి పన్ను చెల్లింపు లు కూడా ఆన్ లైన్ లో జరుగుతుండడంతో ఒకే సారి రెండు బిల్లులు చెల్లించవచ్చు. ప్రస్తుతం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి నల్లా బిల్లు చెల్లించడానికి అవకాశం ఉంది .ఆన్ లైన్ సదుపాయం తో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నల్లా కనెక్షన్ ఉన్న 40, 244 వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది. కాగా నల్లా కనెక్షన్ కు సంబందించి ఆన్ లైన్ లో మొదటి రశీదు విడుదల సంధర్భంగా కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సీనియర్ అసిస్టెంట్ సాగర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , మెప్మా టి ఎం సి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పట్టణంలో విచ్చలవిడిగా హోర్డింగులు, ఫ్లెక్సీల ఏర్పాటు

**గత కలెక్టర్ ఆదేశాలతో తొలగించిన మున్సిపల్ సిబ్బంది... ఇప్పుడు మౌనమేలా..?**
**హోర్డింగుల ఏర్పాటులో కొత్తగూడెం కు చెందిన కీలక నేత హస్తం ఉన్నట్లు పుకార్లు**
**హోర్డింగులు ఏర్పాటుతో రోడ్డుప్రమాదాలు , ప్లాస్టిక్ తో వాతావరణ కాలుష్యం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/డిసెంబర్ 04 / అక్షరం న్యూస్:**

భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మళ్ళీ విచ్చలవిడిగా హోర్డింగుల నిర్మాణాలు , ఫ్లెక్సిల ఏర్పాటు జోరుగా సాగుతోంది. ఈ హోర్డింగుల ఏర్పాటులో కొత్తగూడెం చెందిన కీలక నేత హస్తం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ హోర్డింగుల ఏర్పాటులో ఆయనకు భారీగానే ముట్టాయని టాక్... హోర్డింగులు ఏర్పాటు ముఖ్యంగా ప్రధాన రహదారులు, చౌరస్తాలు, విద్యాసంస్థల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద అనుమతులు లేకుండానే ఏర్పాటు అవుతున్న భారీ హోర్డింగులు కొత్తగూడెం పట్టణ సౌందర్యాన్ని చెడగొట్టడమే కాకుండా, ట్రాఫిక్‌కు , వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. రోడ్డుకు , సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు ఏర్పాటు చేసే బ్యానర్లు, హోర్డింగుల వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. కొన్ని వాణిజ్య సముదాయాలు నిర్మించే హోర్డింగులు రాత్రివేళల్లో ప్రకాశించే లైటింగ్ వల్ల వాహనదారుల దృష్టిని చెదరగొట్టి ప్రమాదాలకు కారణమవుతున్నాయనీ , ఫ్లెక్స్ తో తయారయ్యే ఈ బ్యానర్లు పూర్తిగా ప్లాస్టిక్ కావడం వల్ల వాతావరణం కాలుష్యమవడమే కాకుండా ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడే అవకాశం లేకపోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలో విచ్చల విడిగా హోర్డింగుల ఏర్పాటును గత కలెక్టర్ నిషేధించడమే కాకుండా కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వాటిని పూర్తిగా తొలగించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ప్రకటన బోర్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని గతంలో అధికారులు ఆదేశాలు ఉన్నా ...ఇప్పుడు ఎలా సక్రమమైందని పలువురు ప్రశ్నిస్తున్నారు...? ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఈ అనుమతిలేని హోర్డింగులపై చర్యలు తీసుకోకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ముఖ్యంగా ఈ ఫ్లెక్సీ బ్యానర్లు పూర్తిగా ప్లాస్టిక్ కావడం గమనార్హం, ప్లాస్టిక్ నీ నివారించే అధికారులు ఫ్లెక్సీ తో చేసిన బ్యానర్లను , బోర్డులను అనుమతించడం అంటే ప్లాస్టిక్ ను అనుమతించడమే అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కొన్ని వాణిజ్య సంస్థలు, రాజకీయ పార్టీలు, ఈవెంట్ నిర్వాహకులు తమ ప్రకటనలతో రహదారులను ఆక్రమించుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు హోర్డింగుల విషయంలో గట్టిగా జోక్యం చేసుకుని విచ్చలవిడిగా పెరుగుతున్న హోర్డింగులను వెంటనే తొలగించి నగరాన్ని అందంగా, ప్రమాద రహితంగా , వాతావరణ కాలుష్య రహితంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.



**బ్యానర్ మెటీరియల్ వల్ల దుష్ప్రభావాలు**

బ్యానర్లకు వాడే ఫ్లెక్స్ మరియు పీవీసీ పూర్తిగా ప్లాస్టిక్ ఇవి నేలలో కరుగవు. ఫ్లెక్స్ తో చేసే బ్యానర్లు వేల సంవత్సరాలు భూమిలో అలాగే ఉంటాయి. బ్యానర్లను కాల్చితే విషపూరిత గ్యాస్‌లు బయటకు వచ్చి వాయువును కాలుష్యం చేస్తాయి. బ్యానర్లు వర్షాలు, ఎండ వల్ల రసాయనాలు బయటకు విడుదల చేస్తాయి. అవి విడుదల చేసే రసాయనాల వల్ల గాలి, నేల, నీటిని కూడా కలుషితం చేస్తాయి. బ్యానర్లకు ఉపయోగించే ప్లాస్టిక్ వదిలే విషపూరిత గ్యాస్ గాలి ద్వారా మన శరీరంలోకి చేరితే అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు రావచ్చు. అంతే కాదు ఫ్లెక్స్ బ్యానర్లు కాల్చినప్పుడు వచ్చే దట్టమైన పొగ క్యాన్సర్‌కు కారణమయ్యే రసాయనాలు విడుదల చేస్తుంది. ప్రతి పండుగ, రాజకీయ కార్యక్రమం, షాపింగ్ ఆఫర్ల, పుట్టిన రోజు, రానున్న నూతన సంవత్సరం వేడుకలకు , ప్రభుత్వ కార్యక్రమాలలో వేల కొద్దీ బ్యానర్లు ఉపయోగించిన తర్వాత అవి మొత్తం ప్లాస్టిక్ వ్యర్థంగా మారిపోతున్నాయి. ఈ వ్యర్థాల వల్ల రసాయనం గాలిలో , నెలలో కలవడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు, ఎదురయ్యే ప్రమాదం ఉంది అందుకే సంబంధిత అధికారులు స్పందించి బ్యానర్ల స్థానంలో గుడ్డతో వేసిన బ్యానర్ల వైపు ప్రజల దృష్టి మరలించేలా అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ బ్యానర్లు పూర్తిగా నిషేధించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో కొణిజెటి రోశయ్య వర్ధంతి వేడుకలు

**రోశయ్య గారి రాజనీతి భావితరాలకు స్ఫూర్తి : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, ఆర్థిక మంత్రి గా, ప్రజాసేవకుడిగా దీర్ఘకాలం సేవలందించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.... రోశయ్య గారి రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ ప్రజాసేవ, సాదాసీదా జీవన పద్ధతి, పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజ సేవలో, ప్రజా సంక్షేమంలో రాజకీయ నాయకులు చూపాల్సిన నైతిక విలువలు, పారదర్శకత, వినయశీలత ఆయన వ్యక్తిత్వంలో అభివృద్ధి చెందిన కీలక లక్షణాలు అని సీపీ గుర్తు చేశారు. కొణిజెటి రోశయ్య నిరంతనం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని, మహనీయులు ఆశలను సాధించేందుకు ప్రతి ఒక్కరి తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఎ ఓ శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.




## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో భారీ చేరికలు

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యం**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట, మండలంలోని మాచనపల్లి గ్రామం, మల్యాల గ్రామంలో నుండి బిజెపి పార్టీలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే సర్పంచ్ ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని వారు అభివృద్ధిని చూసి మేము పార్టీలో చేరామని టిఆర్ఎస్ నాయకుడు పర్లపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు గుడి కందుల పావని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, మండలాధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణారెడ్డి, కొలకాని రాజు, తూర్పాటి రాజు, మరియు ఉప్పుల రమేష్, బండారి తిరుపతి యాదవ్, దొంతర వీణ రమేష్ యాదవ్, పర్రెపల్లి మనమ్మ, సంపత్ రావు, సాంబమూర్తి, శ్రీనివాస్, అబిడి తిరుపతిరెడ్డి, రావుల విజయ్, కైలాసకోడి గణేష్, చేర్యాల విజయ్ మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన విద్యార్థిని..

- అభినందించిన ప్రధానోపాధ్యాయులు




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీరామ్ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థిని పలువురు అభినందించారు రాష్ట్ర స్థాయి కబడ్డీ లకు ఎన్నిక కావడం హర్షణీయంగా మారింది. పాఠశాల క్రీడా రంగంలో మెరుగైన ప్రతిభ కనబర్చిన శ్రీరామ్ ఈ విజయంతో మరొక మెట్టు ఎక్కాడు.ఎంపికైన విద్యార్థిని మండల విద్యాధికారి వై రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ , ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పీఈటీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామ్ క్రమశిక్షణతో సాధన చేస్తూ నిరంతరం ప్రతిభను చాటుతున్నాడు. రాష్ట్రస్థాయిలో కూడా తప్పకుండా మెరుగైన ప్రదర్శన ఇస్తాడు అనే నమ్మకం ఉంది" అన్నారు.రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరగనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనబోతున్న శ్రీరామ్ ను గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు అభినందించారు

## విద్యా విధానంపై సమీక్ష సమావేశం




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మరియు పొత్క పెల్లి సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి మండల విద్యాధికారి

వై రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలో జరిగిన మిడ్టెన్ పరీక్ష ఫలితాలను సమీక్షించి. రాబోయే రోజుల్లో నిర్వహించాల్సిన కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో మూడో తరగతి విద్యార్థులకు నిర్వహించవలసిన పరీక్షను గురించి మరియు విద్యార్థులు ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షకు సంసిద్ధులుగా తయారు చేయడం గురించి కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ మరియు పోత్కపల్లి సముదాయ పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు బి. సాంబయ్య మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి ఆర్ పి కిరణ్ సీఆర్పీలు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని చాటుకున్న కనగర్తి 10వ వార్డు అభ్యర్థి అమిదా



ఓదెల/ డిసెంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామలో స్థానిక సాధన ఎన్నికల నేపథ్యంలో 10వ వార్డు అభ్యర్థి అమీదా %-% మునిరోద్దీన్ నామినేషన్ వేసేముందు గ్రామంలో ఉన్న గ్రామదేవతలకు నమస్కరించి మనసారా మొక్కుకొని మతసామరస్యాన్ని చాటుకున్నరు. గురువారం కనగర్తి 10 వ వార్డ్ అభ్యర్థిగా అమీదా %-%మునిరోద్దీన్ నామినేషన్ సందర్భంగా కనగర్తి గ్రామ దేవత శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి నామినేషన్ వేశారు. ఆ భూలక్ష్మి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పరిచే వ్యక్తులను గ్రామ వార్డు ప్రజలు గెలిపించాలన్నారు.

# ప్రజా సేవకు సిద్ధమైన ఉన్నత విద్యావంతురాలు..

- తండ్రి బాటలో తనయ..
- 11వ వార్డు అభ్యర్థిగా మానే లావణ్య.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలేసి ఉద్యమ బాట పట్టి స్వరాష్ట్ర సిద్ధించాక తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన టిఆర్ఎస్ మానే రామకృష్ణ బాటలోని తనయ మానే లావణ్య సైతం పయనిస్తుందని చెప్పాలి. ఈనెల 11వ తారీఖున జరిగే భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ సిపిఎం జిడిపి పార్టీలు బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి వానె రామకృష్ణ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే ఇదే ఎన్నికలలో పట్టణంలోని 11వ వార్డు నుండి ఆయన కూతురు మానే లావణ్య సైతం వార్డు నెంబర్గా పోటీచేసి ప్రజాసేవలో తన తండ్రి చూపిన బాటలో పయనిస్తానని నిరూపిస్తున్నారు. బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన మానే లావణ్య చిన్నతనం నుండి తన తండ్రి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను త్యాగాలను ప్రత్యక్షంగా చూసి తాను సైతం ప్రజాసేవలో ఎంతో కొంత పాలు పంచుకోవాలని ఉద్దేశంతో పార్టీ నిర్ణయం మేరకు పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచారు. సిపిఐఎం పార్టీకి స్థానికంగా స్థిరమైన ఓటు బ్యాంకు కలిగిన 11వ వార్డులో ఆ పార్టీ మద్దతుతో మానే లావణ్య గెలుపు సునాయసమని పలువురు స్థానికులు స్పష్టం చేస్తున్నారు. గురువారం వార్డు పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో ఇంటి ఇంటికి మానేకమల ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచార నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీలంక కాలనీలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మానే లావణ్య మాట్లాడుతూ అశోక్ నగర్ కాలనీలోని స్థానిక సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న సిపిఎం బిఆర్ఎస్ పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. హాలో గడిచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అశోక్ నగర్ కాలనీ అని పూర్తిగా విస్మరించిందని ఎక్కడి సమస్యలు అక్కడే తాండవం వాడుతున్నాయని అన్నారు. అశోక్ నగర్ కాలనీలో ఎంతోమంది వృద్ధులకు వితంతువులకు పెన్షన్ సైతం అందడం లేదని అర్హత ఉన్న పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై పనిచేసి పారిదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీలంక కాలనీ ముంపు నుండి శాశ్వత పరిష్కారానికి కరకట్ట పునర్మాణ పనులకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మానే కమల అశోక్ నగర్ శ్రీలంక కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి గణపతి అమ్మ గుండ్ల రాణి శివమ్మ నాయకులు స్వరూప గౌతమి సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడికే సానుకూలం..

- యర్రంశెట్టి కి బ్రహ్మరథం పడుతున్న కొత్త కాలనీ ప్రజానీకం.
- 14వ వార్డు నెంబర్ గా వెంకట రామారావు గెలుపు ఖాయం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :

స్థానికుడు అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టసుఖాలలో భాగస్వామ్య అవుతూ ప్రతిక్షణం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే యర్రంశెట్టి వెంకట రామారావు కె మా మద్దతు అని 14 వ వార్డు పరిధి కొత్త కాలనీ ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసి ఆయన ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారు. ఈనెల 11 వ తారీకున జరిగే భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలలో 14వ వార్డు బిఆర్ఎస్ జిడిపి పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన సిపిఐఎం పార్టీ అభ్యర్థి ఎర్రంశెట్టి వెంకట రామారావు ప్రచారానికి అను విహస్పందన కనిపిస్తుంది. గత నెల 29వ తారీఖున నామినేషన్ సందర్భంగానే కొత్త కాలనీ ప్రతి ఇంటి నుండి ఒకరు ఒకరిగా కదిలి భారీ సంఖ్యలో ప్రదర్శనగా వచ్చి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అనంతరం ప్రచారంలో కూడా దూసుకెళ్తున్న వెంకట రామారావు కొత్త కాలనీలోని ఇంటింటికి తిరిగి తాను చేసిన పోరాటాలు సాధించిన విజయాలను వివరిస్తూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో గెలుపు పొందితే చేయబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా వాటర్ ట్యాంక్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వరదల సమయంలో కొత్త కాలనీ ప్రజలకు అండగా నిలిచేది కేవలం సిపిఎం పార్టీ కార్యకర్తలేనని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పునరావాస కేంద్రాలకు తరలించి అధికారులతో పోరాడి మరి మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత సిపిఎం పార్టీకే చెందుతుందని అన్నారు. కొత్త కాలనీ సమగ్రాభివృద్ధి లో సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు సున్నం రాజయ్య గేదెల ప్రభావతి గజ్జల కృపావతి బొడ్డు కుసుమాల హయాంలోని జరిగిందని రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కొత్త కాలనీలో తట్టెడు మట్టి కూడా వేయలేదని అన్నారు. 11 తారీఖున జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ ఎన్నికల గుర్తు లేడీస్ పర్సు 14వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎన్నికల గుర్తు కుండ లపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు శాఖ కార్యదర్శిలు గోవర్ధన్ ఝాన్సీ చెన్నూరి వెంకటరమణ ఎర్రం శెట్టి పూర్ణిమ ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రామాంజనేయులు నాయకులు ఎర్రం శెట్టి రాము త్రినాధరావు దన్నూరి శివ హైమావతి సరోజిని అన్నం రమాదేవి ఇల్లా అలివేణి సత్రాలే వెంకటలక్ష్మి. అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారుద.

# భద్రాద్రిలో 'మానే' విస్తృత ప్రచారం

- పెద్ద ఎత్తున మానేకు ప్రజా ఆశీర్వాదం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ స్థానం దాదాపు బిఆర్ఎస్ పరమైనట్లేనని ప్రజల ఆశీర్వాదాన్ని చూస్తే అలాగే అనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ సంయుక్త కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం విధితమే.బిఆర్ఎస్ బలపరుస్తున్న మానే రామకృష్ణ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. పట్టణంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. గురువారం భద్రాచలం పట్టణంలోని 9,11,18,19, 20 వార్డుల్లో మానే రామకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు.ఆయా వార్డుల్లో ప్రజలు మానేకు బ్రహ్మరథం పట్టారు.

### భద్రాచలాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతా ..!

ఈ సందర్భంగా మానే మాట్లాడుతూ... తనకు సర్పంచిగా అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతానని వెల్లడించారు ఎప్పటికప్పుడు సమస్యలను తక్షణమే పరిష్కరించి పుణ్యక్షేత్రం అంగరంగ వైభవంగా ఉండేలా శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు

### మానే గెలుపు అభివృద్ధికి మలుపు : రావులపల్లి రాంప్రసాద్

బిఆర్ఎస్ అభ్యర్థి మానే గెలుపు అభివృద్ధికి మలుపు అని టబిఆర్ఎస్ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని లంబాడి కాలనీ, రిక్షాకాలనీ, జగదీష్ కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని ఆయన పరిశీలించారు. నాయకులకు, కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని కొందరు ధన దాహంతో కుట్రలకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానే గెలుపు తథ్యమని దీన్ని ఎవరు ఆపలేరని ఆయన వెల్లడించారు. బి.ఆర్.ఎస్, సిపిఎం,గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఎసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వార్డులు తిరుగుతూ తమ తమ పార్టీలకు చెందిన సర్పంచ్,వార్డు మెంబర్లను గెలిపించుకోవటానికి పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు

## గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామాభివృద్ధికి,

# సమస్యల పరిష్కారానికి కృషి చేసే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించండి

- సేవా గుణం గల ప్రజాస్వామిక, విప్లవ, కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించండి
- బూర్జువా, ఫాసిస్టు, ప్రజా వ్యతిరేక కూటముల పార్టీల అభ్యర్థులను ఓడించండి
- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఓటరు ప్రజలకు విజ్ఞప్తి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 4 /అక్షరం న్యూస్ : సిపిఐఎంల్ మాసలైన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో

కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణా రాష్ట్రంలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటరు ప్రజలు స్వేచ్ఛగా, స్వతంత్రంగా, మనస్ఫూర్తిగా ఆలోచించి గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే, సేవా గుణంగల, విప్లవ పార్టీల, ప్రజాస్వామిక అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని, బడా బూర్జువా, ఫాసిస్టు పార్టీల ప్రజా వ్యతిరేక అభ్యర్థులను తిరస్కరించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) విజ్ఞప్తి చేస్తున్నది. అని ఆయన అన్నారు. గతంలో అధికారంలో వున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలుగానీ పేదలకు ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, వివిధ పెన్షన్లు, పోడు భూముల పట్టాలు, రైతు, వివిధ కార్మికుల, నిరుద్యోగుల, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి ఏమి చేశారో ఓట్లు అడగటానికి వచ్చిన నాయకులను ప్రజలు ప్రశ్నించమని రంగారెడ్డి అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు సభ్యుల స్థానాలకు, మూడు విడతలుగా అనగా డిసెంబర్ 11,14,17 తేదీల్లో పోలింగ్ జరుగునున్నది. ఇందులో 1,66,55,186 మంది ఓటర్లు పాల్గొనున్నారు. ఇందులో స్త్రీలే అధికంగా వుండటం గమనార్హం. పురుషులు 81,52,231 మంది కాగా, స్త్రీలు 85,12,455 మంది వున్నారు. ఇతరులు 500 మంది ఉన్నారని. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471 గ్రామ పంచాయితీల, వార్డులు 4,168 స్థానాలకు పోలింగ్ జరుగుతుందని ఇందులో 6,69,024 మంది ఓటర్లు ఓటు వేయనున్నారునీ. ఇందులో పురుషులు 3,15,023 మంది, మహిళలు 3,43,969 మంది, ఇతరులు (థర్డ్ జండర్), 24 మంది పాల్గొన్నరని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజావంధా) రాష్ట్ర వ్యాప్తంగా 100 గ్రామ పంచాయితీలు పోటీ చేస్తున్నది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామ పంచాయితీలకు, 2 వందల వార్డులకు తమ అభ్యర్థులను నిలబెడుతుందని ఆయన తెలిపారు. వీరంతా కూడా ప్రజల కోసం నిత్యం పనిచేసేవారే. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అండదండగా ఉంటున్న వారే, పోరాడుతున్న వారే. కనుక ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా, ఎన్నికలన్నా అంబేద్కర్ గుర్తుకు గుర్తుకొస్తారని ఎందుకంటే అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, భారత దేశ పరిస్థితులకు తగట్టుగా నేటి రాజ్యాంగం రూపొందించి, ప్రజాస్వామ్యయుతంగా అమలు చేస్తున్నట్లు పాలకులు చెప్తున్నారని అన్నారు. ఆ ప్రకారం 18 సం౹౹రాలు నిండిన ప్రతి భారత పౌరుడు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యయుతంగా నచ్చిన అభ్యర్థిని ఎంచుకోవచ్చని అనటం మంచి విషమని అన్నారు. కానీ, నేటి పాలక పార్టీల ఆచరణ అందుకు భిన్నంగా ఉన్నదని ఆరోపించారని. ఎన్నికలంటే అంబేద్కర్ ప్రతిపాదించిన స్ఫూర్తిమాయమై, సారా, డబ్బు, మాంసం, అమలు చేయని పుట్ల కొద్ది హామీలిచ్చి గద్దనెకుతున్నారని ఆయన విమర్శించారు. ఏకగ్రీవం పేరుతో సర్పంచ్ స్థానాలు లక్షలు రూపాయల డబ్బు పెట్టి వేలంలో కొందరు పెత్తందార్లు కాజేస్తున్నారని ఆరోపించారు . నిజంగా ప్రజల కోసం పని చేస్తున్న వారికి అవకాశమే లేకుండా పోతుందని. ఆ విధంగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి అక్రమంగా గెలిచిన వారు అవినీతి అధికారుల అండదండలతో గ్రామాభివృద్ధి, సంక్షేమం మరిచి అక్రమ సంపాదన కోసం అక్రమ మార్గాలు చేపడుతున్నారని విమర్శించారు. అందుకే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం౹౹రాలు దాటినా చాలా పల్లెల్లో నేటికి వీధి దీపాలు, రోడ్ల లేకపోవడ రోడ్లున్నా గుంటలతో నడవలేని పరిస్థితులు, అరకొర విద్యా, వైద్య సౌకర్యాలు, రక్షిత మంచినీటి సమస్యలు వంటివి ఎన్నో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీలకు కార్యాలయాలు సైతం లేవని . గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆశించాల్సిన దుస్థితి ఉందని అన్నారు. పైగా ఆర్థిక సంఘం నిధులను పాలక ప్రభుత్వాలు పక్కదారి పట్టించిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. దీనితో ఆదాయ వనరులు లేక గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లటానికి కూడా గ్రామ పంచాయితీలు నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి దుస్థితి మారాలంటే గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే, త్యాగపూరిత, సేవాగుణం గల ప్రజాస్వామిక అభ్యర్థులకు మద్దతిచ్చి గెలిపించుకోవాలని, ఆర్థిక ప్రలోభాలకు, డబ్బులకు, మోసాలకు, సారాకు లొంగి ఓట్లు వేసి నష్టపోవద్దని ఓటరుకు, ప్రజలకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో కెచ్చెల కల్పన పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు, దాసరి సాయన్న డివిజన్ కమిటీ సభ్యులు, మునిగేలా శివ ప్రశాంత్ డివిజన్ కమిటీ, మునిగేలా మహేశ్వరి పార్టీ నాయకురాలు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గంలో

# 1000 కోట్ల అభివృద్ధి..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





- రెండు సంవత్సరాల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలో 1000 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం రాత్రి ప్రజాపాలన ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జరిగిన విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రాంతంలో ప్రజల చేతిలో పాలనను తిరిగి తీసుకువచ్చే పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని, ఇకపై ప్రజా అవసరాలకే ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం నవనిర్మాణమే తన ధ్యేయమని అన్నారు. గోదావరిఖని తో పాటు గ్రామాల అభివృద్ధి సమాంతరంగా జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎలాంటి ఒత్తిడి వచ్చిన తగ్గేది లేదని అన్నారు. రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ మరియు 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. అంతర్గాం మండలంలో 977 ఎకరాలపై ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు.

?? పాలకుర్తిలో 450 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో ప్రారంభమవనున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీ అప్పుల్లో పడిపోయిందని, కాళేశ్వరం, మేడిగడ్డ వంటి ప్రాజెక్టులు రైతులకు ఉపయోగం లేకుండా పోయాయని విమర్శించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు 5 లక్షల సహాయం అందించే కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజలే ఖండిస్తారన్నారు.ప్రాంత అభివృద్ధే లక్ష్యమని, రాబోయే నెలల్లో మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే అన్నారు.ఈకార్యక్రమంలో మనాలి టాగూర్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాత పెల్లి ఎల్లయ్య కాల్వ లింగస్వామి గట్ల రమేష్ ముస్తఫా పెద్దెల్లి ప్రకాష్ ఆసిఫ్ పాషా అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, యూనియన్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కుల సంఘాలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పెద్ద ఎత్తున సత్కారం చేశారు.





## ప్రజా సమస్యలే మా కూటమి మానిఫెస్టో

- జీడీపి కన్వీనర్ గుండు శరత్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :

భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలే మా కూటమి మానిపెస్టో అని గోండ్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ గుండు శరత్ అన్నారు.గురువారం నాడు భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ విజయాన్ని కాంక్షస్తూ జగదీష్ కాలనీ, లంబాడా కాలనీ, అల్లూరి కాలనీ, భూపతిరావు కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీ, రిక్షకాలనీ, రెవెన్యూ కాలనీ, అయ్యప్ప కాలనీ లలో ఎన్నికల ప్రచారం లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ విస్తృత పర్యటన చేశారు. సర్పంచ్ ఎన్నికల గుర్తు" లేడీ పర్సు 'గుర్తు పై అమూల్యమైన ఓటు వెయ్యగలరని అభ్యర్థి%శీ%చారు.బిఆర్ స్, సీపీఎం, జీడీపి కూటమి పట్ల ప్రజాదరణ ఉంది అన్నారు.మానె రామకృష్ణ వెంట 9వ వార్డు అభ్యర్థి మిడియం నాగమణి,17వ వార్డు అభ్యర్థి కణితి రాధ, 18వ వార్డు అభ్యర్థి తెల్లం కామేశ్వరి, 19వ వార్డు అభ్యర్థి మురలా శిరీష, 12వ వార్డు అభ్యర్థి కోర్స చినబాబు, 10వ వార్డు అభ్యర్థి గుండు ప్రదీప్ కుమార్ నాయకులు చింత అరుణ,సావిత్రి, అన్ను, గోసుల శ్రీనివాస్ యాదవ్, డానియల్, వైవీ రావు, బాల కుమార్, రవి, సాయిరాం పాల్గొన్నారు.

## గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీనే

- హుస్నాబాద్ లో సీఎం పర్యటనతో ఒరిగిందేమీ లేదు.
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్.




హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 04(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ లో సీఎం పర్యటనతో ఒరిగిందేమీ లేదని గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడుగడుగునా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అనిమాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూపదేళ్లలో 96 శాతం రిజర్వాయర్ ను పూర్తి చేసి అందులో ఒక టిఎంసి వరకు నీళ్లు నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే.కుర్చీ వేసుకుని గౌరవెల్లిని పూర్తి చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకున్న ఘనత కెసిఆర్ ది.రిజర్వాయర్ కాలువల భూసేకరణ, నిర్మాణానికి సంబంధించి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం రూ 200 కోట్లు కేటాయించిన విషయం మర్చిపోవద్దని అన్నారు.కాలువలకు రూ437 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పుకోవడం తప్ప ఇప్పటివరకు కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేకపోయారు.రెండేళ్లలో మీరేం చేశారనేది ఆలోచించుకోండి.పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికలకు ముందు పాదయాత్రలో భాగంగా గండిపల్లిని సందర్శించి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లు గడిచిన గండిపెల్లి ఊసు కూడా ఎత్తడం లేదు.2014 ముందు హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేది అనంతరం ఎలా మారింది అనేది ఇక్కడ ప్రజలందరికీ తెలుసు, ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదనడం సీఎం, మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నా.ఎలాంటి అభివృద్ధి జరగందే హుస్నాబాద్ పట్టణానికి పలుమార్లు జాతీయ అవార్డులు వచ్చాయా,కేవలం ఒక కళాశాలకు అనుమతులు తెచ్చి హుస్నాబాద్ కు ఎంతో చేశామని చెప్పడం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన కాంగ్రెస్ పార్టీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ :

భద్రాచలం గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన కాంగ్రెస్ పార్టీ... తరఫున గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య క్రియాశీలంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంలో భద్రాచలంలోని రామాలయ గుడి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ ,అలాగే ఒకటో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న చెంచు సుబ్బారావుని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అభ్యర్థుల గుర్తులతో కూడిన బ్యాలెట్ నమూనాలను ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాంపెయినింగ్ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైన్యంలా పనిచేయాలి టిపిసిసి సభ్యులు : శౌరీ**



ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు శౌరీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి/ ,/డిసెంబరు 04/ అక్షరం న్యూస్:.పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేద్దామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి కోరారు. విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురామిరెడ్డి ని టిపిసిసి సభ్యులు, సంవిధాన్ బచావో కో ఆర్డినేటర్ జే.బీ శౌరీ మర్యాదపూర్వకం కలిసి పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రెండో విడత, మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు సూచిస్తూ ప్రోత్సహించాలని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం ఎంపీకి ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓ.బి.సి జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మల రాజశేఖర్, ఎన్.ఎస్.యుఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినుద్దీన్, మైనార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ను సన్మానించిన బీసీ, పద్మశాలి సంఘం నాయకులు



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 04/అక్షర న్యూస్

హుజురాబాద్ మండలానికి నూతన తాహశీల్దార్ గా బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు స్వీకరించిన జక్కని నరేందర్ ను రాష్ట్ర పద్మశాలి సంఘం, బిసి ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సన్మానించారు. జక్కని నరేందర్ గతం లో గన్నేరువరం మండలంలో పనిచేస్తూ అక్కడి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మండల ప్రజలందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రభుత్వ అధికారిగా విశిష్ట సేవలు అందించారు.

అలాగే హుజురాబాద్ మండలంలో కూడా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడంలో వారు కృషి చేయాలని రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బి. సి. ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, ,బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్, బోయిని సంపత్, చిలువేరు శ్రీకాంత్, తాటిపాముల దేవేందర్, కోడెం రవి, కుసుమ రమణయ్య, తలకొక్కుల శ్రీనివాస్, మాడుగుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

- **జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 4 /అక్షరం లీగల్ న్యూస్ –:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 21 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు2.సివిల్ కేసులు3.చీటింగ్ కేసులు4.చిట్ పన్డ్ కేసులు5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు7.చిన్నచిన్న దొంగతనం కేసులు8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

- **గవర్నర్ కు డబ్ల్యూజేఐ వినతి**



హైదరాబాద్, (కరీంనగర్/చిగురు మామిడి)డిసెంబర్,04 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలనుబిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి తీసుకెళ్ళింది.యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యు), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం గురువారం లోకభవన్ లోగవర్నర్ ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకుఅవకాశం కల్పించాలని కోరింది.ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ ధ్రుష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాలసమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయంతీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.



## ప్రజల్లో లేకున్నా డబ్బు గల వ్యక్తి కోసం నాయకుల అన్వేషణ



ఓదెల పెద్దపల్లి నవంబర్ 04(అక్షరం న్యూస్)

పల్లెల్లో స్థానిక సంస్థల సందడి మొదలైంది ఓదెల మండలంలోని దాదాపు 22 గ్రామాలలో ఎన్నికల సందడి జోరుగా కనబడుతుంది బలమైన అభ్యర్థుల కోసం అన్ని పార్టీలు అన్వేషిస్తున్నాయి రిజర్వేషన్ అనుకూలించని గ్రామాలలో ప్రజల్లో లేకున్నా ఆర్థికంగా డబ్బులు బాగా ఉన్న వ్యక్తుల కోసం అన్ని పార్టీలు అన్వేషణ మొదలుపెట్టాయని చెప్పొచ్చు ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికలంటే ఆశామాసి కాదని ఇప్పటికే కొంతమంది నాయకులకు అర్థమయిపోయింది తమ శాల్తీలు గల్లంతు అవుతాయని తెలిసి బాగా డబ్బున్న వ్యక్తులను వెతుకులాడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం! ఈనెల మూడు నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభమై స్థానిక సంస్థల ఎన్నికలకు పల్లెల్లో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది ఇప్పటినుండే గ్రామాలలో పండుగ సందడి ఏర్పడింది 22 గ్రామపంచాయతీలకు గాను 6 క్లస్టర్ల ఓదెల కనగర్తి కొలనూరు కొమిర ఇందుర్తి గ్రామాలలో 3 నా నామినేషన్లు దాఖలు చేయనున్నారు కొన్ని గ్రామాలలో అయితే రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఒకే వ్యక్తిపై మూడు పార్టీల నాయకులు వెళ్లి కలుస్తున్నట్టు సమాచారం మాజీ సర్పంచులు సీనియర్ కార్యకర్తలు అసంతృప్తి వైనం ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కనీసం సర్పంచ్ కాగానే వార్డ్ మెంబర్ గా గాని పోటీ చేసే అవకాశం ఇవ్వడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తా ఉంది! ప్రతి పార్టీలో ఇదే చర్చ జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాకరాక అవకాశం రావడం తోటి మేము ఎలాగైనా గెలుస్తామని నమ్మకంతో పని చేశామని ఇంతలోనే కొంతమంది నాయకులు మీ దగ్గర డబ్బు లేదు డబ్బున్న వ్యక్తులని సర్పంచి బరిలోకి దింపుదామని చెప్పడం బాధాకరమని కొంతమంది చెప్పగానే చెబుతున్నారు కొంతమంది సర్పంచ్ అభ్యర్థులు ఇప్పటినుండే ప్రచారం మొదలుపెట్టి ఇంటింటా తిరుగుతూ నేను సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను మాకే ఓటు వేయాలంటూ వరుసలు కలుపుకుంటూ ఇంటింటా తిరిగి వేడుకుంటున్నారు

నామినేషన్ పూర్తయితే గాని కానీ ఎవరు పోటీలు ఉంటారో తెలియని పరిస్థితి ఏర్పడింది అంతా అయోమయం గందరగోళం అసంతృప్తితో గరంమీదున్న కార్యకర్తలు అసంతృప్తులను బుజ్జగిస్తూ నామినేటెడ్ పోస్టులకు ఆశ చూపుతూ ఎలాగైనా తమకు అనుకూలమైన వ్యక్తులను గెలిపించుకోవాలనే ఒక తపనతో అభ్యర్థులకు మాయమాటలు చెప్పి బరిలోకి దింపుతున్నారని జోరుగా చర్చ జరుగుతోంది బలమైన అభ్యర్థులు గెలిస్తే తమకు ఎప్పుడైనా ఇబ్బందిగా మారవచ్చు అనే అనుమానంతో ముందుచూపుతో ఏమి తెలియని తన చేతిలో కీలుబొమ్మగా మారే వ్యక్తులను మాత్రమే ప్రోత్సహిస్తూ మేము ఉన్నాము మిమ్ములను గెలిపిస్తాము అని బలి పశువులు చేస్తున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డబ్బులు లేకపోయినా పరవాలేదు కేవలం నామినేషన్ మాత్రమే వేయండి మేమే మిమ్మల్ని గెలిపిస్తామని మాయ మాటలు చెబుతూ అమాయకులను బరిలోకి దింపుతున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు ఇష్టం లేకపోయినా బలవంతంగా మా చేత నామినేషన్ వేయిస్తూ మమ్ములను ఇంటింటికి తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది కొంతమందిని పూర్మాయించి ప్రతి వాడవాడకు తిరిగి ఎక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉందో తెలుసుకొని ఆ వ్యక్తికి ఆపోజిషన్గా వారి కుటుంబం నుంచే ఒక వ్యక్తిని పురమాయిస్తున్నట్టు సమాచారం దీని వలన కుటుంబాలలో తగాదాలు పెట్టుకొని బంధాలను బంధుత్వాలను దూరం చేసుకునే పరిస్థితి ఈ రాజకీయ నాయకులు తీసుకువస్తున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి ప్రోత్సహిస్తే భార్యాభర్తల మధ్య తగాదాలు సృష్టిస్తారని వీరిని నమ్ముకుంటే ఉన్న ఆస్తులు అన్ని పోయి బజారున వాడే పరిస్థితి ఏర్పడుతుందని కొంతమంది తస్మాత్ జాగ్రత్త అని జాగ్రత్త పడుతున్నారు

## కొత్తగూడెం నియోజకవర్గం పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో సమీక్ష నిర్వహించిన ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 4/ అక్షరం న్యూస్ – :

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గం పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి, పేద ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్లకు ప్రభుత్వం అందిస్తోన్న పథకాలను వివరించాలని ఎంపీ సూచించారు. అనంతరం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి కొత్తగూడెం పట్టణంలో ముఖ్య నాయకులతో కలిసి రాత్రి వేళ అల్పాహారం సేవిస్తూ ముచ్చటించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



మద్నూర్ / డిసెంబర్ 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

కామారెడ్డి జిల్లా మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వార్డు మెంబర్లతో సహా సర్పంచును గెలిపించండి గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు హామీ ఇచ్చారు. మద్నూర్ మండల కేంద్రంలోని 9వ వార్డులో ఎమ్మెల్యే సమక్షంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందుర్వార్ అశోక్ తో పాటు సర్పంచ్ కు భారీ మెజారిటీ అందించాలని ఎమ్మెల్యే వార్డు ప్రజలను గ్రామస్తులను కోరారు. చేరికల అనంతరం ఎమ్మెల్యేకు 9వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసే అశోక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉష సంతోష్ మేస్త్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు నూతనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి గోపి పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించాలి: ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /డిసెంబర్ 04(అక్షరం న్యూస్ - కామారెడ్డి)

కామారెడ్డి జిల్లా డోంగ్లి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రేఖా శివాజీ పటేల్ గారి నామినేషన్ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలనిపిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు..బితాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈ రెండేళ్ల కాలంలోబి బినియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎటువంటి పక్షపాతం చూపకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశానని చెప్పారు.గత పదిహేనేళు గా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు.డోంగ్లీ మండల కేంద్రానికి తాను ఇప్పటి వరకు సీసీ రోడ్ల కోసం రూ. 70 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు.భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే డోంగ్లి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగి, ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్

డిసెంబర్04:మొదటి విడత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు.గురువారం మండలం లోని గిద్దబండ తండా ను పోలీసులు సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించి అక్కడి ప్రజలతో,వివిధ పార్టీ నాయకులతో ఎస్సై దూరిమెట్ల నరేష్ యాదవ్ మాట్లాడుతూస్థానిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అయన హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని అయన కోరారు.పోలీసుల అనుమతి లేకుండా ఎన్నికలకు సంబదించి సభలు,సమావేశాలు నిర్వహించ రాదని అయన తెలిపారు.ఎన్నిక ల నిబంధనలను అతిక్రమించి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించి నట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని అయన హెచ్చరించారు

# మెనూర్ గ్రామ అభివృద్దె నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్

మద్నూర్ /డిసెంబర్ 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మెనూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యం తో ఎన్నికల బరిలో నిల్చోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్ తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు ఆదేశాలు అనుసరంగా యువ నాయకుడు అశోక్ పటేల్ కు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నుకోవడం జరిగింది. అశోక్ పటేల్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలుపొంది ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో గ్రామ ప్రజలకు మౌలిక వసతులు, సదుపాయాలు, అభివృద్ధి పనులతో గ్రామానికి తన వంతు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారంలో ఉన్నటువంటి ప్రజా పాలన ప్రభుత్వం, ఎమ్మెల్యే సహకారం తో గ్రామంలో ఉన్నటువంటి విద్యా, వైద్యం పై ప్రత్యక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. మురికి కాలువలు, సిసి రోడ్లు, పరిశుభ్రత పై ప్రత్యక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ



యువతకు భవిష్యత్తు కు తన వంతు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో పోటీతత్వ లక్షణాలు ఏర్పర్చి వారి భవిష్యత్తు కు పునాది వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ పంచాయతీ ద్వారా సేవాలు అందిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు నన్ను గెల్పించి గ్రామ అభివృద్ధి అందరు భాగస్వామ్యం కావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కాంతారావు గ్రామాలపై ప్రత్యక దృష్టి పెట్టి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మెనూర్ ఇందిరమ్మ కాలనీ (సూసైటీ ) లో 50 లక్షల నిధులు మంజూరు చేసి సిసి రోడ్డు పనులు చేపించి సూసైటీ కాలనీ వాసుల కళలను సహకారం చేయడం జరిగిందని తెలిపారు. మిగతా పనులను ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో పూర్తి చేసి మెనూర్ ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు.మెనూర్ గ్రామానికి ఇందిరమ్మ 34 ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. కావున మన గ్రామ అభివృద్ధి కోసం అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్లను భారీ మెజారిటీలతో గెల్పించాలని గ్రామ ప్రజలను అశోక్ పటేల్ పత్రిక ప్రకటన ద్వారా వేడుకోవడం జరుగుతుంది.

# గ్యాస్ వాడకం పై ప్రమాదల నివారణ అప్రమత్తత పై అవగహన






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/4 డిసెంబర్/ అక్షరం న్యూస్ :

కొత్తగూడెం పట్టణం లోని మేదర బస్తీ ఏరియా లో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధినీ విద్యార్థులకు వంట గ్యాస్ వాడకం పై తాగు జాగ్రత్త ల పై సివిల్ సప్లైస్




హెచ్ పి గ్యాస్ మేనేజర్ ఎం. ఏ అలీం అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఒకవేళ ఏమైనా అనుకోని ప్రమాదాలు జరిగితే పాటించాల్సిన చర్యలను నివృత్తి చేశారు.గ్యాస్ వాడే టప్పుడు గ్యాస్ లీక్ జ్ అయినా వెంటనే 1906 నెంబర్ కి డైల్ చేయండి. డైల్ చేస్తే మీ గ్యాస్ డీలర్ యొక్క మెకానిక్ వచ్చి మీ యొక్క సమస్య నీ వెంటనే పరిష్కరిస్తాడనీ తెలిపారు.మీ వంట గ్యాస్ కి వాడే సురక్ష రబ్బర్ ట్యూబ్ నీ ప్రతి ఒక్క వినియోగదారుడు 5 సంవత్సరాల ఒకసారి మార్చాలనీ.మర్చి నాట్లయితే ప్రమాదం నుండీ బయట పడవచ్చని తెలిపారు. సురక్ష రబ్బర్ ట్యూబ్ మీ యొక్క డీలర్ వద్దనే తీసుకోవాలని తెలిపారు.



విద్యార్థులకు గ్యాస్ వాడకం పై సందేహాలను అడిగి తెలుసుకొని వాటిని అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం,మెకానిక్ రామస్వామి, డెలివరీ బాయ్ రమేష్ పాల్గొన్నారు.

## రామగుండం టీ జంక్షన్‌లో 27 అడుగుల గణపతి విగ్రహ శంకుస్థాపన



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని టీ%-%జంక్షన్ వద్ద 27 అడుగుల ఎత్తైన గణపతి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మనాలి రాజ్ ఠాకూర్ పాల్గొని శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని, ప్రజలు కోరిన పనులు హైమాస్ట్ లైట్లు, డ్రైనేజీ లైన్లు, సీసీ రోడ్లు, వాటర్ లైన్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు వెంటనే పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతి వాడిలో లైటింగ్, శుభ్రత, కాలనీ రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు.వచ్చే నెలల్లో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభం కాబోతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతాయని అన్నారు. ప్రతిపక్ష విమర్శలు అభివృద్ధిని ఆపలేవని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో 1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కాంగ్రెస్‌నాయకులు ఏబీసీ రెడ్డి శ్రీనివాస్ బాలరాజు, మచ్చ కుర్తి చంద్రమౌళి అసిఫ్ పాషా కాంట్రాక్టర్లు, సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కార్యక్రమం ముగిసింది.



## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి

- రోశయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన కమిషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 04/ అక్షరం న్యూస్:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ముఖ్య సలహాదారుడుగా పోషించిన, ముఖ్యమంత్రిగా ఆర్థిక మంత్రిగా రాష్ట్రానికి సేవ చేసిన వ్యక్తి పొనిగేటి రోశయ్య అని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ గుర్తు చేశారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో రోషయ్య వర్ధంతి వేడుకలను చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పెట్టిన మహనీయుడు రోశయ్య అన్నారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు సాధన నిధులనుండి ఇచ్చేవారని, 4-5 నెలలకు ఒకసారి వేతనాలు అందేవని, మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని గ్రహించి ఈ విషయంపై కులంకుశంగా చర్చించి అప్పటి ఆర్థిక మంత్రి రోషయ్య సలహాలతో ఒకటో తేదీని మున్సిపల్ ఉద్యోగులకు మున్సిపల్ కార్మికులకు అందరికీ జీతాలు అందించే విధంగా కృషి చేసిన మహనీయులు రోశయ్య అని అన్నారు. అందరికీ ఒకటో తేదీ 010 కింద జీతాలు అందించారని గుర్తు చేయించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆర్థిక మంత్రి రోశయ్య కొంతకాలం ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిస్ రాజ్ కుమార్ , టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609